# డోర్ డెలివరీ చేసేవారు కరోనావైరస్ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు:

Indian Scientists' Response to COVID-19

సంస్థ పేరు: COVID-19 : భారతీయ వైజ్ఞానికుల ప్రతిస్పందన

https://indscicov.in/

IndiSciCovid



**పరిచయం:**

**కరోనావైరస్ వ్యాప్తిని నివారించే నేపథ్యంలో ప్రభుత్వం విధించిన ఆంక్షలు నిత్యావసరాల కొనుగోలుకు ఆటంకం కలిగించవచ్చు. ఇటువంటి సమయంలో నిత్యావసరాల డోర్ డెలివరి కీలకం అవుతుంది అందువల్ల డెలివరి చేసే వారి ఆరోగ్య భద్రత చాలా ముఖ్యమైంది. నిత్యావసరాలు అనగా రోజువారి సరుకులు, గ్యాస్ సిలిండర్లు, న్యూస్ పేపర్లు, తినుబండారాలు, మందులు మొదలైనవి. పైన పేర్కొన్న యే వస్తువునైనా మీరు డెలివరీ చేస్తునట్టైతే గనుక, మీరు చాలామంది వ్యక్తులను కలుస్తుండొచ్చు మరియు ఇతరులు తాకిన వస్తువులను మీరు తాకుతుండొచ్చు. పైగా మీరు కరెన్సీ నోట్లను, నాణేలను క్రమం తప్పకుండా తాకుతుండొచ్చు మరియు మీతో పనిచేసేవారికి దగ్గరగా ఉంటూ, వారు తాకిన వాహనాన్ని మీరు కూడా తాకుతుండొచ్చు. ప్రైవాటిలో ఏ ఒక్క పని మీరు చేస్తున్నా, మీ ఆరోగ్యం, మీ కుటుంబ ఆరోగ్యం మరియు మీ కష్టమర్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి, క్రింద పేర్కొన్న ఈ చిన్నపాటి జాగ్రత్తలను పాటించండి.**



**సాధారణ మార్గదర్శకాలు:**

క్రమం తప్పకుండా చేతులు శుభ్రం చేసుకోవడం, చేతులతో ముఖాన్ని తాకకపోవటం వంటి తెలిసిన జాగ్రత్తలతోపాటు మీరు డెలివరీ చేసేటప్పుడు ఈ జాగ్రత్తలు పాటించండి. ఎల్లప్పుడూ చేతులను శుభ్రం చేసుకోవడం కుదరదు కాబట్టి, మీరు బయటకి వెళుతున్నప్పుడు, మీతోపాటు సోపు మరియు నీళ్ళు ఉంచుకోండి. ఇంకా కుదిరితే ఒక చిన్న బాటిల్ లో సోపు కలిపిన నీటిని తీసుకెళ్ళండి. మీరు సాధారణంగా వాడే సోపులోంచి ఒక చిన్నపాటి ముక్కను నీటిలో బాగా కలిపి ఆ మిశ్రమాన్ని మీతో ఉంచుకోండి. పై విధంగా చేయగలిగితే నురగ రాగలగిన సోపు మిశ్రమం మీరే సొంతంగా చేసుకోవచ్చు. మీరు షిఫ్టులో ఉన్నప్పుడు లేదా డెలివరీ మధ్యలో ఉన్నప్పుడు కుదిరినప్పుడల్లా, రోడ్డు పక్కన ఆగి చేతులను శుభ్రంచేసుకోండి. తప్పకుండా మాస్కును ధరించండి, మీకు మాస్కు కొనటానికి లభ్యమవ్వకపోతే , మీరే సొంతంగా తయారు చేసుకోండి.

**మీకు ఒంట్లో బాగలేకపోతే:**

మీరుగాని, మీ సహచరులుగాని కరోనా వైరస్ లక్షణాలు ప్రదర్శించినట్టైతే (దగ్గు లేదా జ్వరం), మీరు పనిచేయకపోవటం మంచిది. మీ యజమాని లేదా మేనేజర్కి కు ఇలాంటి పరిస్థితుల్లో జీతంతో కూడిన సెలవు మంజూరు చేయాలి. జ్వరంతో పనికి వెళ్ళినట్టైతే, వైరస్ మీ కష్టమర్లకి లేదా తోటి వ్యక్తులకి సోకే ప్రమాదం ఉంది.






**వ్యక్తిగత పరిశుభ్రత, ఇంట్లో పరిశుభ్రత:**



ఇంట్లోంచి వెళ్ళేముందు, మరియు బయటనుండి తిరిగివచ్చినప్పుడు తప్పకుండా స్నానం చేయండి. దీనివల్ల వైరస్ ను మీనుండి మరొకరికి సోకకుండా నియంత్రించవచ్చు. బయట నుండి తిరిగి రాగానే మీ చెప్పులను ఇంటి వాకిలి బయటనే వదిలి, మీ ముఖానికి తొడిగిన మాస్కును జాగ్రత్తగా తీసేసి, దాన్ని పారవేసి, స్నానం చేసేవరకు ఇంటిలోని ఏ వస్తువుని ముట్టుకోకండి. ఒకవేళ మీరు పునర్వినియోగ మాస్కును ధరించినట్టైతే, ఇంటికి రాగానే మాస్కును, మీరు బయటకు వెళ్ళినప్పుడు ధరించిన బట్టలను ఒక విడిగా ఉంచిన బకెట్టులో వేసి, వీలైతే వెనువెంటనే డిటర్జెంటుతో శుభ్రం చేయండి.



**పని మధ్యలో తినాలి అన్నప్పుడు:**

మీరు పని మధ్యలో ఆహారం తీసుకోవాలి అన్నప్పుడు, చేతుల్ని సోపు లేదా సానిటైజర్ ఉపయోగించి శుభ్రం చేసుకోండి లేదా ఆహారాన్ని శుభ్రంగా ఉన్న, భద్రపరచిన, చేతితో తాకని స్పూనుతో స్వీకరించండి.



డెలివరి వాహనం - జాగ్రత్తలు:

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, COVID-19కు కారణమైన కరోనా వైరస్ లోహపు (మెటల్) ఉపరితలాల మీద మూడు రోజులపాటు జీవించి ఉండవచ్చు. మీ షిఫ్టు అయ్యాక ఇంటికి రాగానే, స్నానం చేసేముందే, మీరు డెలివరీకి ఉపయోగించిన వాహనాన్ని సోపు నీళ్ళతో శుభ్రం చేయండి. మీరు ఎక్కువసార్లు ముట్టుకునే వాహనం యొక్క హాండిల్ బార్, డోర్ హాండిల్, స్టీరింగ్ వీల్ మరియు డాష్ బోర్డును సోపు నీళ్ళతో శుభ్రం చేయండి.

**సామానులు డెలివరి చేస్తున్నప్పుడు:**




మీ కస్టమర్లకు సామన్లు చేరవేస్తున్నప్పుడు, ఎదుటి వ్యక్తులనుండి 1-2 మీటర్ల దూరాన్ని పాటించండి. మీ ఆరోగ్యం మరియు మీ కస్టమర్ల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని, మీరు డెలివరీ చేస్తున్న సామాన్లను ఇంటి బయటే వదిలేయండి. ఒకవేళ మీరు డెలివరీ కోసం ఇంటి లోపలికి వెళ్ళవలసి వస్తే (గ్యాస్ సిలిండర్లు, వాటర్ కేన్లు వంటి వాటిని డెలివరీ చేస్తున్నప్పుడు), ఇంటిలో ఎటువంటి ఉపరితలాలను (డోర్లు, కౌంటర్లు) తాకకుండా ఉండడానికి ప్రయత్నించండి. ఖాళీ సిలిండర్లను, నీటి కేన్లను తిరిగి మీ వాహనంలోకి లోడ్ చేసిన తరువాత మీ చేతులను సోపు నీటితో శుభ్రం చేసుకోండి. మీ కస్టమర్లను వీలైనంతవరకు, మీకు చెల్లించాల్సిన నగదును కరెన్సీ/నాణేల రూపంలో కాకుండా డిజిటల్ పేమెంట్ల ద్వారా స్వీకరించండి.

ఈ కథలు విలక్షణమైన దృశ్యాలను చిత్రీకరించడానికి మరియు మేము అందించే సమాచారాన్ని సందర్భోచితంగా చేయడానికి ఉద్దేశించబడినవి. దీని ద్వారా, ఇక్కడి విషయాన్ని సులభంగా నివేదించడం జరిగింది. శాస్త్రీయ ఖచ్చితత్వం కొరకు, దయచేసి వెబ్‌సైట్ లోని సంబంధిత ప్రతులను చూడగలరు.